## ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు

# దోపిడీ అరికట్టాలి

- బీఎస్పీ ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



2

keratam.in

కెరటం
(సామాన్యుడి ఆయుధం)
న్యూస్
www.digital.keratam.in

గురువారం, 29 జూన్ 2023



## సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే

# స్పందించరా..?

### సిపిఐ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో ప్రదర్శన-మున్సిపల్ కార్యాలయం ముట్టడి



- ప్రత్యేకాధికారి పాలన"లో పరిస్కారానికి నోచుకోని ప్రజా సమస్యలు
- ప్రజల గొంతెండుతున్నా స్పందించని పాలనాయంత్రాంగం
- పాల్వంచ పట్టణ ప్రజల కష్టాలు తీర్చే నాధుడే కరువు
- ప్రజల కనీస మౌలిక వసతుల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టండి
- ప్రజాఅందోళనపై స్పందించకుంటే ఉద్యమ సాతాను చవిచూపిస్తాం
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ: సమస్యలతో ప్రజలు సతమతమవుతుంటే కనీసం అధికారులు స్పందించారా అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష ప్రశ్నించారు. పట్టణంలో మంచి నీటికి శాశ్వత పరిష్కారం చూపించాలని, ప్రజాసమస్యలు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ వద్ద నుండి ప్రదర్శనగా మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాష మాట్లాడుతూ గ్రేడ్ 1 మున్సిపాలిటీగా ఉన పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డులలో కనీసం అవసరాల కూడా కలిపించటంలో అధికార యంత్రాంగం పూర్తిగా విలమైందన్నారు. గత 25 సంవత్సరాలుగా మున్సిపాలిటీకి పాలకవర్గం లేకపోవడంతో పాల్వంచ పట్టణం సమస్యల నిలయంగా మారిందని అన్నారు. తక్షణమే పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహించి పాలక వర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణానికి నలుదిక్కుల నీటి వనరులు పుష్కలంగా ఉన్నప్పటికీ రోజు త్రాగు నీరు అందిచలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మిషన్ భగీరథ నీళ్ళు ఇస్తాము అని గొప్పలకు పాయి కిన్నెరసాని, మొర్రేడు వాగు పంప్ హౌస్ లను నిరుపయోగంగా చేయడం వలనే నేడు నీటి ఎద్దడి పరిస్థితి వచ్చిందని, అనేక మారుమూల ప్రాంతాల్లో కనీసం మిషన్ భగీరథ పైప్ లైన్లను వెయ్యలేదని అన్నారు. తక్షణమే పాల్వంచ మున్సిపాలిటీలో త్రాగునీరుకు శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారి పరిపాలనలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా సమస్యలు విలయతాండం చేస్తున్నాయని, కనీస మౌలిక వసతుల సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోవట్లేదని ఎద్దేవా చేశారు. వర్షాకాలం ప్రారంభమైన ప్రజల దాహార్తిని తీర్చడంలో అధికార యంత్రాంగం నేరపూరిత వైఖరితో స్పందించకపోవడం పాల్వంచ మున్సిపాలిటీకి పట్టిన దౌర్భాగ్యం అని అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజల కనీస మాలిక వసతులైన త్రాగునీరు అంతర్గత రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు ఇంటి నెంబర్లు సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి అధికారులు సమస్యలనైనా పరిష్కరించాలి లేదా మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసుకోవాలని ప్రజా ఆందోళన పై స్పందించకుంటే ఉద్యమ సత్తా చవిచూపిస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతపత్రాన్ని మున్సిపల్ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, డి సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, నరహరి నాగేశ్వరరావు, జ్యోతుల రమేష్, గాలి పద్మ,, లక్ష్మి, సంఘమిత్ర, ఈశ్వరమ్మ, కృష్ణవేణి, బిక్కులాల్, కోటి నాగేశ్వరరావు, నాగమల్ల సత్యనారాయణ, వాడే లక్ష్మి, రవి, కిరణ్, బాలు, రమేష్, రాజు, జ్యోతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.







# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ

- పాఠ్యపుస్తకాల వ్యాపారాన్ని నియంత్రించలేని ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు
- పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ



**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు చేసే ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాల వ్యాపారం యధేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ అన్నారు. ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలోబుధవారం ఇల్లందు పట్టణంలోని పిడియస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నూతన విద్యా సంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో అడుగడు గునా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని ఈ క్రమంలో ప్రవేట్ విద్యాసంస్థలను ఆశ్రయించిన విద్యార్థుల వద్ద ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను వసూలు చేస్తూ నేటికీ నోటీస్ బోర్డులపై ఫీజు వివరాలను నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాసంస్థలపై ప్రభుత్వ విద్యా శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో దీనికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు, పుస్తక వ్యాపారస్తులు కుమ్మక్కై ప్రాథమిక విద్యాభ్యాస పుస్తకాలను సైతం ఆకాశానంటే ధరలకు విక్రయించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకునే వీరిపై విద్యా శాఖ అధికారులు నోరు మెదపకపోవడంలో అంతర్యం ఏమిటని అన్నారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేక ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు భరించలేక పేద విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని చేసి ప్రైవేటు విద్యాసంస్థల దోపిడికి కళ్లెం వేయాలని అన్నారు. విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాల వ్యాపారం చేసే వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ధరలు నియంత్రించి విక్రయించుకోవాలని లేనిపక్షంలో పిడిఎస్‌యూ ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడియస్‌యూ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎ.పార్థసారధి, సహాయ కార్యదర్శి గంగాధర గణేష్,కోశాధికారి తరుణ్, నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు దోపిడీ అరికట్టాలి



- బీఎస్పీ ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**

ప్రైవేటు పాఠశాలల విద్యా సంస్థలు తల్లిదండ్రుల వద్ద నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తు దోపిడీకి పాల్పడుతున్నాయని వాటిని అరికట్టాలి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు? బుక్స్,యూనిఫామ్స్,అమ్ముతూ వేలకు, వేలు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఎస్పీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకోని ఆందోళన కార్యక్ర మాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,అసెంబ్లీ మహిళా అధ్యక్షు రాలు కోలా మల్లికా,కేతిని కుమారి,ఏడెల్లి మర్థమ్మ, ఎర్రంశెట్టి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.







## గౌతంపూర్ కాలనీలో స్వచ్ఛతా పఖ్వాడ

**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమంలో భాగముగా ఈనెల అనగా జూన్ 16 వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు వివిధ స్వచ్ఛత కార్యక్రమములు నిర్వహించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా బుధవారం గౌతంపూర్ కాలనీ నందు సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జీఎం బి.రవీందర్ హాజరయ్యి గౌతంపూర్ వాసులకు స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం పరిసరాలని పరిశుభ్రపరిచే కార్యక్రమంలో భాగస్వాములమౌతామని తెలిపి గౌతంపూర్ కాలనీలలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జీఎం బి.రవీందర్, టిబిజికేఎస్ వైస్ ప్రెసిండెంట్ ఎండి.రజాక్, ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, సీనియర్ పిఓ జి.సుధాకర్, ఈఈ సివిల్ రాజారామ్, సివిల్ సుపర్వైసర్ బెన్హూర్, సేవ కొ ఆర్డినేటర్ సాగర్, సేవ సెక్రటరీ అనిత మరియు కాలనీ వాసులు, సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.





## లయన్ ఏబి చారి గుండెపోటుతో మృతి

### ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ప్రగాఢ సంతాపం!

**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**

ఆర్టీసీ సంస్థలో విశిష్ట సేవలు అందించి అటు లయన్స్ క్లబ్‌లో సీనియర్ లైన్‌గా సామాజిక సేవలందిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియంలో డీకే చైర్మన్‌గా, జాయింట్ ట్రెజరర్‌గా విశిష్ట సేవలు అందిస్తున్న ఏబి చారి(70) బుధవారం స్థానిక శ్రీనగర్‌లోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మరణించారు. వారికి సన్నిహితులైన భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, చుంచుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంతోటి పాల్, లైన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అమృతపల్లి కోటేశ్వరరావు, ఆర్టీసీ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ కవరం హరి, సతీష్ తదితరులు చారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు.





## చిన్నారుల కేరింతల నడుమ

# కొల్లు పద్మ మనవడి జన్మదిన వేడుకలు

**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌లో ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ చిన్న కుమారుడి ముద్దుల కొడుకు కొల్లు లోహితాక్ష్ పుట్టినరోజు వేడుకలు సంబురంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కొల్లు పద్మ దంపతులు చిన్నారులతో కేక్ కట్ చేయించి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ కనకదుర్గ విచ్చేసి మాట్లాడుతూ కొల్లు పద్మ వారి ఇంట్లో జరిగే ప్రతి అకేషన్ అంగన్వాడీ సెంటర్‌లో పిల్లలతో కలిసి చేస్తారు వారి లాగానే అందరూ ముందుకు రావాలి అని, కొల్లు లోహితాక్ష్ ఇలాంటి పుట్టినరోజులు 100 జరుపుకోవాలని, వాళ్ళ నానమ్మ లాగా నవ్వుతూ అందరినీ నవ్విస్తూ ఉన్నత చదువులు చదివి మంచి బాటలో నడిచి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ తేజావత్ బావుసింగ్ టీచర్లు పుష్ప, అంజలి, చిన్నాదేవి, ఆయమ్మలు మణి, పద్మ, పిల్లలు పిల్లల తల్లులు పాల్గొని లోహితాక్ష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.







అనంతరం గణేష్ టెంపుల్‌లో లోహితాక్ష్ పుట్టినరోజు సందర్భంగా పూజలు చేయించారు.






## పంచాయతీ కార్యాలయం శంకుస్థాపన

**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**



పాల్వంచ మండలం దంతేలబొర ఎస్సీ కాలనీ లో ఐటీడీఏ నిధుల నుంచి బుధవారం సర్పంచ్ గద్దల రమేష్ నూతన గ్రామపంచాయతి కార్యాలయం రూ.20లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ భవనం లేక ఎన్నో ఇబ్బందులకి గురయ్యామని, పంచాయతీ కార్యకలాపాలు, సమావేశాలు చెట్ల కిందనే నిర్వహించడం జరుగుతున్నదని, తమ ఇబ్బందులను చూసి గ్రామపంచాయతీ భవనం నిర్మించుకోవటకు ఐటిడిఏ వారు తమ గ్రామానికి రూ.20 లక్షలు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ బర్ల శంకర్, ఉప సర్పంచ్ బర్ల వెంకట నరసమ్మ, వార్డు సభ్యులు కోలేటి ఆదిలక్ష్మి, తాళ్ల శ్రీలత, పాయం లక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికులకు జీవిత భీమా

# భాధ్యత ప్రభుత్వానిదే

### ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య

**శామ్, జూన్28(కెరటం ప్రతినిధి)**



ఆటో రంగ కార్మికులకు ప్రభుత్వమే జీవిత భీమా ప్రీమియం చెల్లించి వారి జీవితా లకు భరోసా కల్పించాలని ఏఐటియుసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గణేష్ టెంపుల్ ఆటో అడ్డాలో పునర్నిర్మించిన ఏఐటియుసి జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని కమీషనరు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ స్వయంపాదిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికులకు జీవిత భద్రత లేకుండా పోతోందన్నారు. భవన నిర్మాణ కార్మిక రంగం తరహాలో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఎలాంటి శరతులు లేకుండా పింఛన్ సౌకర్యం కల్పించడంతోపాటు జీవిత భీమా, హెల్త్ ఇన్సూరెన్సు వంటి సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా ఆటో రుణాలు అందించాలని కోరారు. ఈ చెలాన్ల నుండి ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో రాయితీలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు కిషన్, జగదీష్, గంగాధర్, నిరంజన్, రవి, రామ్మూర్తి, అక్బర్, గోవర్ధన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.